Sakshi

DT- 04/05/17.

# 32 మెట్రోస్టేషన్ల వద్ద పార్కింగ్ స్థలాలు ఖరారు

సాక్షి,సిటీబ్యూరో: నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 65 మెట్రో స్టేషన్లలో ఇప్పటివరకు 32 స్టేషన్ల వద్ద పార్కింగ్ స్థలాలు ఖరారైనట్లు హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. ఇందులో 15 చోట్ల మల్టీలెవల్ పార్కింగ్ (బహుళవరుసల పార్కింగ్ వసతులు) సదుపాయాలు కల్పిస్తామన్నారు. బుధవారం సచివాలయంలో మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి నవీన్‌మిటల్ మెట్రోపనులు, పార్కింగ్ ఏర్పాట్లు, ప్రయాణికులకు కల్పిస్తున్న వసతులపై జీహెచ్ఎంసీ, ఆర్టీసీ , ట్రాఫిక్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరుకైన రహదారులున్న ప్రాంతాల్లో నిర్మిస్తున్న మెట్రోస్టేషన్ల వద్ద భూగర్భ పార్కింగ్ (అండర్ గ్రౌండ్‌పార్కింగ్) వసతుల ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని...ఇందుకోసం ఆయా విభాగాల అధికారులు తక్షణం ఆయా స్టేషన్ల పరిసరాలను పరిశీలించాలని ఆదేశించారు. మెట్రో స్టేషన్లను సమీప బస్‌స్టేషన్లు, ఎంఎంటీఎస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లతో అనుసంధానించే పనులు శరవేగంగా జరుగుతున్నాయని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. మెట్రోస్టేషన్లకు సమీపంలోని ప్రభుత్వస్థలాలను పార్కింగ్ కోసం సేకరిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ బి.జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మెట్రోపనులపై సమీక్షిస్తున్న మున్సిపల్‌శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్